**COMMUNIST PARTY OF INDIA (MARXIST)**

**ANDHRA PRADESH COMMITTEE**

H.No. 27-28-12, CPI(M) State Committee Office
Yamalavari Street, Governor Pet, Vijayawada -2
☎ 0866 - 2577202, Fax: 0866 - 2577203
E-mail: cpimap@gmail.com

**ప్రచురణార్థం/ప్రసారార్థం:**

**తేది: 9 ఆగస్టు, 2018,**

**విజయవాడ.**

## ప్రభుత్వ నిర్బంధ చర్యలకు ఖండన

ముఖ్యమంత్రి చంద్రబాబు పాడేరు పర్యటన సందర్భంగా గిరిజన సంఘం నాయకులను గృహనిర్బంధం చేయడాన్ని భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు) రాష్ట్ర కమిటీ తీవ్రంగా ఖండిస్తున్నది. ముఖ్యమంత్రి ఎక్కడకు వెళ్ళినా అక్కడ వామపక్షాలు, ప్రజాసంఘాల నాయకుల్ని ముందస్తుగా అరెస్టు ఆనవాయితీగా మారింది. ఈ అప్రజాస్వామిక చర్యలను ఖండించాలని ప్రజాతంత్రవాదులకు విజ్ఞప్తి చేస్తున్నాము.

తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక నాలుగేళ్లు గిరిజనుల సంక్షేమం పట్టించుకోకుండా వారి జీవనాధారమైన భూమి, అటవీ సంపదను గుంజుకుని కార్పొరేట్లకు కట్టబెట్టింది. బాక్సైట్ తవ్వకాల కోసం గిరిజనులను వారి భూమి నుండి తరిమేస్తున్నది. గిరిజన పాఠశాలల్లో భాషా వాలంటీర్లను తొలగించి వారికి విద్య అందకుండా చేసింది. గిరిజన యూనివర్సిటీ ఊసే లేదు. నేటికీ రోడ్డు మార్గాలు లేక సరైన వైద్య సదుపాయాలు లేక గిరిజనుల జీవితాలు అధోగతి పాలయ్యాయి. గిరిజనుల సమస్యలను పరిష్కరించకుండా వారి నోరు నొక్కేయడానికే ముఖ్యమంత్రి పాడేరు పర్యటన సందర్భంగా గిరిజన సంఘం రాష్ట్ర కార్యదర్శి పి.అప్పలనర్స, ఇతర నాయకులను ఇళ్ళలోనే నిర్బంధించారు. వారిని వెంటనే విడుదల చేసి వారి సమస్యలను విని పరిష్కరించాలని, గిరిజనుల మనుగడకు ప్రమాదకరంగా మారిన బాక్సైట్ తవ్వకాలను వెంటనే నిలిపివేయాలని సిపిఐ(యం) డిమాండ్ చేస్తున్నది.

**(పెనుమల్లి మధు)**
రాష్ట్ర కార్యదర్శి